
దాసరి నారాయణరావు
కృష్ణవేణి సమర్పించు
లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్
రావణుడే రాముడైతే?
నిర్మాత: ఎన్. ఆర్. అనురాధాదేవి
పూర్ణా రిలీజ్

నటీనటవర్గం

నటసామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు

మురళీమోహన్

ప్రభాకరరెడ్డి

షాడా

కె. వి. చలం

మోహన్‌బాబు

మరియు

జయచిత్ర

లత

జయమాలిని

ఉషాచౌదరి

స్వర్ణ

పుష్ప

అతిథినటులు

అల్లు రామలింగయ్య

త్యాగరాజు

ముక్కామల

స్పెషల్ అప్పీరెన్స్

షావుకారు జానకి

కథాసంగ్రహం

జీవితం అనుభవాల ఆలాపన గీతం. పుట్టిన ప్రతిమనిషి అనుకున్నది అనుకున్నట్టే జరిగితే ప్రతి మనిషి జీవితం మోహన గీతమే అవుతుంది. కానీ, అనుకున్నది జరగనప్పుడు, అయినవారు తనకు లేనప్పుడు, కావలసినవారు దూరమయినప్పుడు ఆమనిషి బ్రతుకే ఒక విషాద గీతం అవుతుంది.

తన చుట్టూవున్న సమాజాన్ని అర్థంచేసుకుని, తన పరిస్థితి అలా కావడానికి కారణాన్ని గ్రహించినవాడు– ఈ సమాజం మీద, తను యిలా కావడానికి కారకులైన వాళ్ళమీద తిరుగుబాటు చేస్తాడు. అప్పుడు ఆ మనిషి జీవితం పగ, ద్వేషం, కసితో సలసల లాడుతుంది– అప్పుడు అతని బ్రతుకే రౌద్ర గీతం అవుతుంది.

అన్ని శక్తులూవుండి అనుకున్న గమ్యం చేరనివాడు "రావణుడు–"

ఆడిన మాట తప్పని వాడు "రాముడు"

ఆ రావణుడే రాముడయితే ఏమవుతుంది?

ఇదేకథాగీతానికి ఆధారం–మిగతా కథ మీరు చూడాల్సిందే.

పాటలు

పాట 1.

రచన : దాసం గోపాలకృష్ణ

పాడినవారు: : పి.సుశీల

యస్.పి.బాలసుబ్రమణ్యం.

పల్లవి : అతడు ఆహా ఉస్కొ ఉస్కొ పిల్లా
చూస్కొ చూస్కొ మల్లా
నీపక్కన నున్నది ఎవరో కాదు
ఫట్ ఫటా ఫట్ ఫట్
ఫట్ ఫటా ఫట్ ఫట్

ఆమె : ఉస్కొ ఉస్కొ బావా
చూస్కొ చూస్కొ బాగా
నీపక్క నున్నది ఎవరో కాదు
ఫట్ ఫటా ఫట్ ఫట్
ఫట్ ఫటా ఫట్ ఫట్

చరణం 1

అతడు : అబ్బా! చెంయ్యి వేస్తే చాలు
నువ్వు చుర చుర మన్నావు
కన్ను కొడితే చాలు
నువ్వు కర కర మన్నావు!
పక్క కొచ్చావ్ ఇక్కడ చిక్కావ్
ఇప్పుడు చెప్పు ! ఇక్కడ చెప్పు !
ఎక్కడి కెళ్తావు ? నువ్వెక్కడి కెళ్తావు ? ఉస్కొ

చరణం 2.

ఆమె : నువ్వు చెయ్యివేసిందెపుడు
నే చుర చుర మన్నదెపుడు
నువ్వు కన్ను కొట్టిందెపుడు
నే కర కర మన్నదెపుడు
ఇప్పుడు చెప్పు ఇక్కడ చెప్పు
ఏం చేయ మంటావు
నన్నేంచేయమంటావు
ఉస్కో ఉస్కో:

పాట 2. రచన : దాసం గోపాలకృష్ణ
పాడినవారు: యస్.పి. బాలసుబ్రమణ్యం

పల్లవి : ఉప్పు చేప పప్పు చారు
కలిపి కలిపి కొట్టాలి
తాయారమ్మ ఇంటికెళ్ళి
తట్టి తట్టి తట్టి తట్టి
తలుపు తట్టాలి :ఉప్పు

చరణం 1 అరకోడి ఏపుడు నంజు కుంటు
అగ్గిలాంటి తాటి సిగురు పోసుకోవాలి.
దమ్ము పట్టి కరీం బీడి కాల్చు కుంటూ
గుమ్మెత్తే కారా కిళ్ళి ఏసుకోవాలి.
చిక్కులేవి రాకుండా కాసు కుంటూ
చుక్క లాంటి పడుచుదాన్ని చూసుకోవాలి.
అంటే :ఉప్పు:

చరణం : పట్టి పట్టి మీసాలు దువ్వుకుంటూ
పందెమేసి సరసానికి తొడకొట్టాలి
మల్లెపూలు మంచంపై చల్లుకుంటూ
ఇల్లంతా పువ్వులతో నింపెయ్యాలి
పడుచుతనం పొగరంతా చూపుకుంటూ
తాయారమ్మ అందమంతా అదర కొట్టాలి
అదరకొట్టే తీరాలి : ఉవ్వ :

పాట 3. రచన : వేటూరి సుందర రామమూర్తి

పాడినవారు : యస్. జానకి
యస్.పి.బాలసుబ్రమణ్యం

పల్లవి : రవి వర్మకే అందని
ఒకే ఒక అందానివో
రవి చూడని, పాడని, నవ్య నాదానివో :రవి:

చరణం : ఏరాగమో తీగదాటి
ఒంటిగా నిలిచే
ఏయోగమో నన్ను దాటి
జంటగా పిలిచే
ఏమూగ భావాలో అను రాగ యోగాలై
నీపాటలే! పాడనీ! :రవి:

చరణం2 : ఏగగనమో కురుల జారి
నీలిమై పోయె
ఏఉదయమో నుదుట చేరి
కుంకుమై పోయె
అకావ్య కల్పనలే ! నీ దివ్య శిల్పాలై
కదలాడనీ ! పాడనీ ! :రవి:

పాట 4.

రచన: ఆత్రేయ
పాడినవారు : యస్. పి.బాలసుబ్రమణ్యం.

పల్లవి–1 ప్రేమంటే తెలుసా నీకు
తెలియనిదే ప్రేమించకు
మన సిచ్చానని బదులే లేదని
పిచ్చిగా నిందలు వేయకు
ప్రేమను చిచ్చుగా మార్చకు ॥ప్రేమ

చరణం–1 నీమనసు నీదిరా
ఇచ్చుకో దాచుకో
ఏమైనా చేసుకో
ఎదటివాళ్ల మనసిమ్మని, అడిగేందుకు నువ్వెవరు?
అలిగేందుకు నువ్వెవరు ?
ఎవరుకాని ఎవరినో
ప్రేమ భిక్ష అడిగావు
నిన్ను ప్రేమించిన మనిషిని
పిచ్చిదని అన్నావు ॥ప్రేమ ॥

చరణం–2 నీలో నువ్వే అనుకున్నావ్
ఏదేదో ఊహించావ్
నీదేనని కలగన్నావ్
కలలోకరివి, కళ్లోకరివి
ఎలా కుదురుతుందిరా?
ఏమి మిగులుతుంది
ప్రేమ మార్గమెన్నడూ
ఒకే వైపు దారికాదు
నువ్వు నీ తలుపును తెరిస్తే
ఎదుటి తలువు తెరుచుకోదు :ప్రేమ :

చరణం—3 ఏం నవ్వురా? నవ్వు చూద్దాం
నవ్వలేవు కదూ ?
నవ్వమంటే నవ్వలేవు
నువ్వు రమ్మంటే రాదురా నవ్వు
ఇవ్వ మంటే ఇవ్వలేరు
ఇచ్చానంటే తీసుకోరు
అంతేరా జీవితం! అంతే !
కోరుకుంది జరిగితే
దేవుడనేవాడులేడు
నిన్ను కోరుకున్న వారికి
నువ్వేరా దేవుడు :(ప్రేమ :

పా॥ 5.

రచన : డా॥ సి. నారాయణ రెడ్డి
పాడినవారు : పి. సుశీల
యస్. పి. బాలసుబ్రహ్మణ్యం.

పల్లవి : కనులలో నీరూపం
మనసులో నీ గీతం
కదలాడే —నేడే— హాహాహా ॥ కనులలో ॥

చరణం : సిగిలినేనై నా అనుభూతి నీవైతే చాలు
పదివేలు! కోరుకోనింక ఏ నందనాలు
ఏజన్మకైనా నీవే నాకుతోడుంటే చాలు
అంతేచాలు! యెదలో కోటి రసమందిరాలు ॥కనులలో॥

చరణం : ఆకొండపైన ఆగే మబ్బు తానే ఏమంది ?
ఏమంటుంది ? కొండఒడిలోనే ఉండాలంటుంది.
నీకళ్ళలోనే ఒదిగే బొమ్మ తానేమంది ?
ఏమంటుంది? పదికాలాలు ఉంటానంటుంది ॥కనులలో॥

పాట 6. రచన: ఆత్రేయ
పాడినవారు : ఎస్. జానకి

పల్లవి : ఆకలెంతో దాహమెంతో
అంతే అంతే మోహము
వ్యామోహము శృంగారము
॥ఆక॥

దాన్ని లవ్ అను, లస్ట్ అను
రొమాన్సు అను,
ఏమన్నా? ఏదైనా ?
సింగ్ అండు డాన్స ....సింగ్ అండు డాన్స
జీవితమే ఒక ఛాన్సు
॥ఆక॥

చరణం–1 ఇదిపాపమనే పుణ్యాత్ములను
అయ్యో పాపమంటాను
జస్ట్ పిటీ

ఇది తప్పని జంకే పిరికి వాళ్లను
తప్పుకోండి అంటాను
గెటవే!

తప్పు ఒప్పు తలకు ఒక్క రకమురా
ఇది ఒప్పుకోకపోతే నే నరకమురా
సింగ్ అండు డా
సింగ్ అండు డాన్స్
జీవితమే ఒక ఛాన్సు

:ఆక :

:రణం–2: హద్దు దాటితే ఆకలయినా రోగమే అవుతుంది.
హద్దుమీరితే ఏదైనా నేరమే అవుతుంది.
యా ! యా !

హదద్దు అదుపూ దేనికైనా అందము
అని ముందు కాళ్ళకేసుకోకు బంధము
సింగ్అండ్ డాన్స్–సింగ్ అండ్ డాన్స్
జీవితమే ఒక ఛాన్సు

: ఆక :

సాంకేతికవర్గం

దాసరి నారాయణ రావు,
కె.యస్.మణి
కె.బాలు
హరి
జి.కె.వెంకటేశ్
బ్రహ్మాజీరావు
రాధ
ప్రకాశ్
కె.యస్.హరి
గంగాధర్
శాస్త్రి
రాధాకృష్ణ
ధవళ సత్యం
సాయి
బాబూరావు
ఈశ్వరయ్య
అప్పాజీ
ఎ.రాజేశ్వర్
యస్.జి.పి. ప్రసాద్ రావు

కాంతి ప్రింటింగ్ ప్రెస్ విజయవాడ—2


దాసరి నారాయణరావు
కృష్ణవేణి సమర్పించు
లక్ష్మీ ఫిలింస్ కంబైన్స్
రావణుడే రాముడైతే?
నిర్మాత: ఎన్. ఆర్. అనురాధాదేవి